


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మే 22, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# జలమయమైన రోడ్లు

రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ

నెలాఖరులోగా రుతుపవనాల రాక

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కావాలి

జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

**విశాఖపట్టణం/హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా

మిగతా 2లో

# ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్

తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల హతం

ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా



ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్టులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు.

వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం.. గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల

కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి.. ఎన్‌కౌంటర్‌లో 27మంది నక్సల్స్ మృతి

ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్‌శర్మ ప్రకటన.. ఎదురుకాల్పుల్లో మరణించిన మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్

పలువురు కీలక నేతలు సహా మొత్తం 27 మంది మృతి.. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అడవుల్లో నెత్తుటి ధారలు

ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ జవాన్ ఒకరు మృతి..మరి కొంతమందికి గాయాలు

పక్కా సమాచారంతో భద్రతా దళాల ఆపరేషన్.. బుధవారం తెల్లవారుజామున గర్జించిన తుపాకులు

ప్రధాన కార్యదర్శి హెూదా ఉన్న నేత మరణించడం ఇదే మొదటిసారని వెల్లడి

అసాధారణ విజయం అన్న ప్రధాని మోదీ.. నంబాలపై కోటిన్నర రూపాయల రివార్డు!

వరంగల్ ఆర్ఈసీలో ఎంటెక్ చదువుతూ అజ్ఞాతంలోకి వెళ్లిన శ్రీకాకుళం వాసి

**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్

మిగతా 2లో




# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర

ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం

కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు

**నల్లగొండ:** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమిషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమిషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు

మిగతా 2లో



# ట్రంప్ ఒత్తిడికి తలొగ్గిన మోడీ

పాక్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో విఫలం

రాజీవ్ వర్ధంతి కార్యక్రమంలో సిఎం రేవంత్

ఇందిరాగాంధీ హయాంలో పాక్‌కు గట్టి గుణపాఠం

చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాహుల్‌పై విమర్శలు

దేశ భద్రత, సమగ్రత విషయంలో జవాన్లకు అండగా ఉంటాం

రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

2లో

# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

సిఎం రేవంత్పై అనుచిత వ్యాఖ్యలు సహించం

కెటిఆర్‌ను హెచ్చరించిన విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్:** కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చెక్కినట్లుగా ప్రవర్తిస్తున్నాడని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు కెటిఆర్ జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి గురించి అనవసరంగా మాట్లాడటం తగదన్నారు. అంతే కాకుండా కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేసారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఉమ్మడి జిల్లా మంత్రులు అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టుల పరంగా

మిగతా 2లో



# సీజన్ వచ్చినా విత్తనాలేవి?

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ ఏదీ?

కాంగ్రెస్ పాలనలో రైతులకు అరిగోస

అన్నదాతలకు ఇంకా అందని రైతు భరోసా

ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

**జహీరాబాద్:** కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. వానకాలం సీజన్ ప్రారంభమైనా రైతులకు జీలుగ, జను ము విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచలేదని చెప్పారు. బుధవారం సాయం త్రం జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం జాడి మల్కాపూర్‌లో దుర్గాదేవి జాతరకు హరీశ్ వచ్చారు. అనంతరం

మిగతా 2లో

# ఆధ్యాత్మిక ధామం.. సంప్రదాయాల సంగమం!

**కాళేశ్వరం, కాటారం:** దక్షిణ భారతంలో సరస్వతి పుష్కరాలు జరుగుతున్న ఏకైక ప్రాంతం.. భిన్న రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు.. ఆయా ప్రాంతాల వారి సంప్రదాయ పూజలతో త్రివేణి తీర ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల ఏడో రోజు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల వారు అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించడంతోపాటు కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి సన్నిధిలో ప్రణమిల్లుతున్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా త్రివేణి సంగమం తొణికిసలాడింది. ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాల కలబోతగా

మిగతా 2లో



# అతిధుల కోలాహలం మధ్య ఘనంగా రసాల వారి వివాహ మహోత్సవ వేడుక

### వివాహంలో పాల్గొన్న బంధుమిత్రులు
### పలు పార్టీల నాయకులు సగర సంఘం నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో సగర భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్, బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేసాగర్ –అలివేలు ల కూతురు స్రవంతి – మధు సాగర్ ల వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు తెలంగాణ సగర సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరెక్క సత్యం, యాదాద్రి భువనగిరి జిల్లా సగర సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లెట్ల మారయ్య సాగర్ ,రాష్ట్ర నాయకులు గోల్లూరి రాములు సాగర్, ఆలేటి యాదగిరి సాగర్ ,కల్లెట్ల వెంకన్న సాగర్, వడ్డేపల్లి రాములు సాగర్, వడ్డేపల్లి దశరథసాగర్, నేర్లకంటి నరేందర్,భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

**వివాహంలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు, మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కుల ఐలయ్య యాదవ్,మహమ్మద్ అక్బర్ అలీ, ఏపూరి సతీష్, వట్టి కోటి శేఖర్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహా, ఎండి రహీం షరీఫ్, ఉప్పల కృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, వెంకటాచారి, సుర్వి వెంకటేష్ గౌడ్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, వంగరి రఘుపతి,ఉష్కాగుల గిరిబాబు, సురపల్లి జవహర్, గోల్లూరి వెంకటేష్, అశ్విని రవి,గొల్లూరి యాదగిరి సాగర్, గొల్లూరి శివ సాగర్,



బిఆర్ఎస్ నాయకులు చిలువేరు బిక్షం, డాక్టర్ లింగస్వామి, తెలంగాణ బిక్షం, బాకారం నాగరాజు, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు శంకర్,పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

**వివాహంలో పాల్గొన్న రసాల వెంకటేష్ సాగర్ మిత్ర బృందం**

నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ బద్దుల మల్లేష్ యాదవ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, సురపల్లి రాజేష్, దాచేపల్లి ఉమాశంకర్, ప్రముఖ వ్యాపారవేత్త తడబోయిన శీను, బిఆర్ఎస్ నాయకులు జనార్ధన్, అక్కనపల్లి వీరయ్య, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

**వివాహంలో పాల్గొన్న పత్రికా ప్రతినిధులు పాత్రికేయులు**

వార్త మిర్రర్ దినపత్రిక ఎడిటర్ బత్తుల శ్రీధర్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ బద్దుల మల్లేష్ యాదవ్, బద్దుల మురళి యాదవ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ పాషా, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, నల్గొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా రిపోర్టర్ సంగిశెట్టి ధనంజయ్, చరణార్థి తెలంగాణ రిపోర్టర్ గంగాపురం సాయి, శికిలమెట్ల ప్రభాకర్,తెలంగాణ గళం రిపోర్టర్ సింగం కృష్ణ, పలు పత్రికా పాత్రికేయులు పాల్గొన్నారు నూతన వధూవరులను ఆశీర్వదించారు రసాల వారి వివాహ మహోత్సవానికి విచ్చేసిన అతిధులకు స్వాగతం పలికిన రసాల గాలయ సాగర్, గోపాల్ సాగర్, యాదయ్య సాగర్, ప్రముఖ వారాహి రియల్ ఎస్టేట్ సంస్థ అధిపతులు రమేష్ సాగర్, ఈశ్వర్ సాగర్, రసాల వారి బంధుమిత్రులు వివాహానికి విచ్చేసిన అతిధులకు స్వాగతం పలికారు అతిధులందరూ విందుకు హాజరయ్యేలా కృషి చేశారు



### రాసాల వారి వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వార్త మిర్రర్ ప్రతినిధులు
### బద్దుల శ్రీధర్ యాదవ్ -బద్దుల మురళి యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో సగర భగీరథ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్– అలివేలు దంపతుల కుమార్తె, అల్లుడు స్రవంతి –మధు సాగర్ ల నూతన దంపతులను ఆశీర్వదించిన వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక ఎడిటర్ బద్దుల శ్రీధర్ యాదవ్, బద్దుల మురళి యాదవ్, రాసాల యాదయ్య సాగర్, ఈ వివాహ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గొల్లూరి యాదగిరి సాగర్, వీరమల్ల జంగయ్య, వార్త మిర్రర్ నారాయణపూర్ రిపోర్టర్ చిలువేరు జంగయ్య, బిఆర్ఎస్ నాయకులు పేరే రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోదీజీ యాదాద్రి రైల్వేస్టేషన్ ప్రారంభం ఎప్పుడు!

**దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఆధునిక సౌకర్యాలతో యాదాద్రి రైల్వేస్టేషన్ అభివృద్ధి 9 సంవత్సరాలుగా ప్రకటనకే సరి!**

### యాదాద్రి రైల్వే స్టేషన్ పనుల స్థలాల పరిశీలనలు.. పర్యవేక్షలతో హడావిడి..!




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకంలో భాగంగా స్థానికంగా ఉన్న అన్ని రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని, దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఆధునిక సౌకర్యాలతో యాదాద్రి రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేస్తామని 2016 లోనే యాదాద్రి కి ఎంఎంటిఎస్ సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించారు,

**9 సంవత్సరాలుగా ప్రణాళికలు.. స్థలాల పర్యవేక్షణలు**

యాదాద్రి కి ఎంఎంటిఎస్ సేవలను విస్తరించే ప్రాజెక్టు ఖర్చు మొత్తం రైల్వే శాఖ భరిస్తుందని రైల్ వికాస్ నిగం లిమిటెడ్ ఆధ్వర్యంలో పనులు జరుగుతాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జయంతో పాటు సికింద్రాబాద్ డిఆర్ఎం ఏకే గుప్తా తెలుపుతూ వస్తున్నారు

**640 కోట్ల టెండర్ లను రైల్వే బోర్డు ఆమోదించింది... పనులు మొదలుపెట్టింది లేదు!**

33 కి.మీ.ల పొడవును చేపట్టడానికి 640 కోట్ల టెండర్ ని రైల్వే బోర్డు ఆమోదించింది అక్టోబర్ 24, 2024 హైదరాబాదులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులో 2/3 వంతు



పంచుకోవడానికి ముందుకు రాకపోవడంతో ఇక్కడ ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రయాణికులు యాత్రికులకు ప్రయోజనకరంగా ఉంటుంది కాబట్టి రైల్వేలు దాని ఖర్చు భరించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు ఘట్కేసర్ నుండి యాదాద్రి సమీపంలోని రాయగిరి వరకు దాదాపు 33 కి.మీ.ల పొడవును చేపట్టడానికి?640 కోట్ల టెండర్ ల ను రైల్వే బోర్డు ఆమోదించింది ఈ పనులు రెండేళ్లలో పూర్తికానున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు

**2023 జూలై 22 రైల్వే అధికారులతో కార్యచరణ.! ఆగస్టు 6న 25 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన!**

యాదాద్రి కి ఎంఎంటీఎస్ రాక కోసం ఘట్కేసర్ నుంచి రాయగిరి వరకు 33 కి.మీ.ల మార్గంలో ఇప్పుడున్న 2 లైన్లతో పాటు ఎంఎంటిఎస్ కోసం మరో లైన్ అదనంగా నిర్వహించనున్నారు రైల్వే అధికారులు జులై నెలలో కార్యచరణ చేపట్టారు.! మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి రైల్వే స్టేషన్ కు 25 కోట్లతో అభివృద్ధి పనులకు ఆగస్టు 6న శంకుస్థాపన చేశారు, ప్రధాని మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అభివృద్ధిని మరిచారు

**- యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్**




# సీఎం రేవంత్‌రెడ్డిది పర్సంటేజీ పాలన: కేటీఆర్

**కమీషన్ల గురించి మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు**

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శవాలూ తీయలేని దద్దమ్మ ప్రభుత్వమిది**

**నోటీసులకు, విచారణకు భయపడం.. ప్రభుత్వాన్ని వదిలిపెట్టం**

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

నల్లగొండ టూటౌన్: ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా ఇచ్చే నోటీసులకు, విచారణలకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ పట్టణంలో బుధవారం ఓ వివాహానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, పర్సంటేజీల పాలన అని విమర్శించారు. కమీషన్లు ఇవ్వనిదే ఈ ప్రభుత్వంలో పనులు కావని స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగ వేదికలపైనే చెబుతున్నారని అన్నారు. 20 శాతం, 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని కాంట్రాక్టర్లు రాష్ట్ర సచివాలయంలోనే ధర్నా చేశారని గుర్తుచేశారు. ఈ కమీషన్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కమిషన్ల ఏర్పాటు, నోటీసులు అంటున్నారని ఎద్దేవా చేశారు. ఇది దద్దమ్మ ప్రభుత్వం: ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ విమర్శించారు. 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోయి గురువారానికి మూడు నెలలు పూర్తవుతుంది. అందులో చనిపోయినవారి శవాలను కూడా తీసుకురాలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు విచారణ లేదు. అందుకు కారణమైన సంస్థపై చర్యలు లేవు. కాంగ్రెస్ వచ్చాక వట్టెం పంపుహౌస్ మునిగింది. పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా చర్యలు లేవు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా ప్రచారం చేస్తున్నా ప్రజలకు వాస్తవాలు తెలుసు. దేశంలో చట్టాల మీద, న్యాయ వ్యవస్థ మీద తమకు సంపూర్ణ నమ్మకం ఉంది. ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయం, ధర్మమే గెలుస్తుంది. తెలంగాణకు మేలు చేసినవారిని ఆ దేవుడే కాపాడుతాడు. ఎన్ని నోటీసులు ఇచ్చినా హామీలు అమలు చేసేంతవరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదు'అని తేల్చి చెప్పారు. కేసీఆర్ వెంట మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆపద్బాంధవులకు అద్భుత శిక్షణ

### 36 రోజులు.. 1,200 మంది
### ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలకు కఠోర శిక్షణ
### రెస్క్యూ, ఫైర్‌ఫైటింగ్, రోప్ క్లైంబింగ్‌పై తర్ఫీదు
### తక్కువ సమయంలో ఎక్కువ మందిని కాపాడటమే లక్ష్యం

గోదావరిఖని: ప్రకృతి వైపరీత్యాల సమయంలో అనుసరించాల్సిన విధానంపై స్టేట్ డిజాస్టర్స్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలకు సింగరేణి శిక్షణ ఇస్తోంది. జల, వాయు, అగ్ని ప్రమాదాలతోపాటు.. బహుళ అంతస్తుల్లో ప్రమాదాలు జరిగినప్పుడు అనుసరించాల్సిన సహాయక చర్యలపై సింగరేణి సంస్థ.. 36 రోజుల పాటు 1,200 మంది ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి శిక్షణ ప్రారంభించింది. వంద మందికి ఒక బృందం చొప్పున, మూడురోజులపాటు పలు అంశాలపై శిక్షణతోపాటు ప్రాక్టికల్స్ కూడా నిర్వహిస్తోంది. ఇలా 36 రోజుల పాటు 12 బృందాలకు శిక్షణ ఇవ్వనుంది. నాలుగు నెలల క్రితమే రాష్ట్రంలో ఎస్‌డీఆర్ఎఫ్ విభాగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రిజర్వ్ పోలీసు విభాగం నుంచి ఆసక్తి ఉన్న 1,200 మందిని ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రాష్ట్రంలోని 12 క్యాంప్‌ల్లో ఉన్నవారికి ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్పందించాల్సిన తీరు, ఆపత్కాలంలో తాము సురక్షితంగా ఉండి, ఆపదలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం లక్ష్యంగా శిక్షణ కొనసాగుతోంది. ముందుగా ఇతర రాష్ట్రాల్లో కొన్ని బృందాలకు శిక్షణ ఇస్తున్నారు. కోయంబత్తూర్, విజయవాడ, పుణె, వడోధర, ఒడిశా రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్‌డీఆర్ఎఫ్ ద్వారా పలు అంశాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. ఒక్కొక్క బృందానికి రెండు నెలల పాటు శిక్షణ కొనసాగుతుంది. దీంతోపాటు రాష్ట్రంలో పలు అంశాలపై స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ (ఎస్‌డీఆర్ఎఫ్) సిబ్బందికి శిక్షణ ప్రారంభమైంది. ముందుగా హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో బోట్లపై వెళ్లి.. నీటిలో చిక్కుకున్న వారిని కాపాడే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత సింగరేణి రెస్క్యూ విభాగంతో శిక్షణ ఇస్తున్నారు.

**ఎస్ఎల్‌బీసీతో సింగరేణి రెస్క్యూపై నజర్**

ఎస్ఎల్‌బీసీ ప్రమాదంతో.. సింగరేణి రెస్క్యూ ప్రాధాన్యం దేశవ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది. సుమారు 40 రోజుల పాటు సొరంగంలో చిక్కుకున్న వారిని వెలికితీసే పనుల్లో సహాయ బృందాలు అందించిన సేవలు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ క్రమంలో నాలుగు నెలల క్రితం ఏర్పాటైన ఎస్‌డీఆర్ఎఫ్ విభాగానికి.. విపత్తుల సమయంలో స్పందించాల్సిన తీరుపై కఠోర శిక్షణ ఇస్తున్నారు. మొదటి బ్యాచ్‌లో డిచ్‌పల్లిలోని 7వ బెటాలియన్‌కు చెందిన వంద మందికి శిక్షణ కొనసాగుతోంది.

**మూడు రోజుల ప్రత్యేక శిక్షణ**

ప్రకృతికి విరుద్ధంగా భూగర్భ గనుల్లోకి వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు వారిని కాపాడే విధానం, అగ్ని ప్రమాదాలు, విషవాయువులు ఏర్పడినప్పుడు ఎలాంటి పరికరాలు వినియోగించి.. ఎలా అదుపులోకి తీసుకురావాలో ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందికి ప్ర త్యక్షంగా చూపించారు. భవనం కూలిపోయినప్పుడు, అ గ్ని ప్రమాదాలకు గురైనప్పుడు సహాయక సిబ్బంది సురక్షితంగా ఉంటూ.. ప్రమాదంలో చిక్కుకున్న వారిని సు రక్షితంగా బయటకు తీసుకురావడమే లక్ష్యంగా ఈ శిక్షణ ఇస్తున్నారు. బుధవారంతో మొదటిబ్యాచ్ శిక్షణ పూర్తయింది. సింగరేణి అందించిన శిక్షణ భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుందని విపత్తుల విభాగం సిబ్బంది పేర్కొన్నారు.





## రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన - పరమేశ్వర్ రెడ్డి

నాచారం, మే 21( వార్త మిర్రర్ ):

రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పరమేశ్వర్ రెడ్డి

రాజీవ్ గాంధీ వర్థంతి సందర్భంగా నాచారం డివిజన్ నాచారం చౌరస్తా లో వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్థంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి.క్రిష్ణా రెడ్డి, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, టోపిక్, కన్న, చిలుకనగర్ మాజీ అధ్యక్షులు బాలరాజు, రామక్రిష్ణ, అజీమ్, సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, ఫిరోజ్, ఈసుప్, ప్రవీణ్, ఈజామ్, మహిళా అధ్యక్షురాలు ఉమ, షినాజ్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నిజాం, కృపాకర్, కాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

నాచారం, మే 21( వార్త మిర్రర్ ):

మల్లాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నెమలి అనిల్ కుమార్. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, బిసి, ఎస్సీ, ఎస్టి సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణ్ - వర్షిని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి

### భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం అనాజీపురం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎదునూరి అండాలు చంద్రయ్య తనయుడు లక్ష్మణ్- వర్షిని వివాహ వేడుకల్లో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విచ్చేసి నూతన వధువు వరులని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల శాఖ అధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, మాజీ జడ్పీటీసీ బీరమల్లయ్య,మాజీ ఎంపీపీ కేషవపట్నం రమేష్, అనాజీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్ యాదవ్, ప్రధనా కార్యదర్శి బొల్లెపల్లి అరవింద్, నాయకులు నీలం సుదర్శన్ గారు, ఎదునూరి మల్లేశ్, ఎదునూరి లింగయ్య,కుంచెం శ్రీనివాస్, జనగాం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అనాజిపురం క్రీడా మైదానంలో వేసవి శిక్షణ శిబిరాలకు బిస్కెట్ల పంపిణీ

### - చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం అనాజిపురం క్రీడా మైదానంలో జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణ శిబిరం 21 రోజు రాష్ట్ర క్రీడ యువజన మరియు క్రీడల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం, కోకో వేసవి క్రీడా క్యాంపులో పాల్గొన్న 100 మంది క్రీడాకారులకు సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వహణ అధికారి (కోచ్) పిట్టల అంజయ్య, అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్, లింగస్వామి, సాయి, సాయినాథ్, వర్షిత, శ్రీవల్లి, భార్గవి, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ ఆరోగ్యం కోసం శారీరక శ్రమ ఎంతో అవసరం

**నడకను మన దినచర్యలో భాగం చేసుకోవడం ఆరోగ్యం సొంతం చేసుకున్నట్లే.**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంపూర్ణ ఆరోగ్యం కోసం సరైన ఆహారంతో పాటు తగినంత శారీరక శ్రమ కూడా తప్పనిసరి అని వైద్యులు తరచూ చెబుతుంటారు. అందుకే ప్రస్తుతం చాలా మంది వాకింగ్‌ను ఎంచుకుంటున్నారు. వ్యాయామం చేయలేకపోయినా, పరిగెత్త లేకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. వాకింగ్ చేయడం చాలా ఈజీ.. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. అయితే, మీరు రోజుకు ఎంత సేపు నడుస్తున్నారో ఎప్పుడైనా గమనించారా..? ఎంత సమయం వాకింగ్ చేయటం ఆరోగ్యానికి మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..రోజూ వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. దీర్ఘకాలంలో ఎంతో మేలు జరుగుతుంది. బరువు తగ్గేందుకు కూడా వాకింగ్ బెస్ట్ ఆప్షన్. డయాబెటిస్, బీపీ తగ్గించడంలో కూడా వాకింగ్ ప్రభావవంతంగా పనిచేస్తుంది. రోజూ నడక వల్ల గుండె ఆరోగ్యం మెరగవుతుంది. నడక రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. అయితే, రోజువారీ వాకింగ్ వ్యక్తిగత ఆరోగ్యం, ఫిట్‌నెస్ స్థాయి, జీవనశైలి కారకాల ఆధారంగా మారుతుంది. సాధారణ ఆరోగ్య ప్రయోజనాల కోసం, వారంలో%ô%చాలా రోజులు కనీసం 30 నిమిషాల పాటు బ్రిస్క్ వాక్ లక్ష్యంగా పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు.నడకను మన దినచర్యలో భాగం



చేసుకోవటం వల్ల మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. నడకతో పాటుగా చిన్నపాటి వ్యాయామాలతో శరీరాన్ని సాగదీయడం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. వాకింగ్‌తో కేలరీలను బర్న్ చేయడంలో, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. మీ కండరాలను బలోపేతం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఉచితంగా హెల్త్ ఇన్సూరెన్స్

మిర్యాలగూడ మే 21:- (వార్త మిర్రర్) బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ కు ప్రతీ సంవత్సరం హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాననీ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్యం, తడి చెత్త, పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, వర్మీ కంపోస్ట్ తయారీపై మండల పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్స్ కు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఉత్తమ సేవలందించిన పలువురు మల్టీ పర్పస్ సిబ్బందిని సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు మల్టీపర్పస్ వర్కర్లు అందరుకి బాగా కష్టపడి పనిచేస్తున్నారని,ఇంకా మెరుగైన సేవలు చేయాలని కోరారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త సేకరించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. గ్రామాలన్ని అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు. ముఖ్యంగా గ్రామపంచాయతీలలో తడికి చెత్త సెగ్రిగేషన్ ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయడం దాన్ని రైతులకు ఇతరులకు అమ్మడం వల్ల గ్రామపంచాయతీకి ఆర్థికంగా డబ్బు సమకూరుతుందన్నారు. కనీసం 2 నెలలకో సారి కంపోస్టు ఎరువును నిరంతరం తయారు చేయాలని కోరుతున్నా. మల్టీపర్పస్ వర్కర్ల అందరికీ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం జీతం ఇవ్వనున్నదన్నారు. ఇక నుండి మీరెవరు కూడా జీతాలు సకాలంలో రావడంలేదని భయపడాల్సిన పనిలేదు ఆధైర్య పడవద్దన్నారు.గ్రామపంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ సిబ్బంది అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ రూ.470లు ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చేయించి ప్రతీ సంవత్సరం రెన్యూవల్




చేయిస్తానని అన్నారు.సహకారాలు అందించండి అందరికీ అండగా ఉంటా గ్రామాల పారిశుధ్యం నియోజకవర్గ అభివృద్ధి భాగస్వామ్యులు కావాలని కోరారు. అనంతరం తమకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించి భరోసాగా ఉంటానని చెప్పిన ఎమ్మెల్యేకు మల్టీ పర్పస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మిర్యాలగూడ, దేవరకొండ డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు రాఘవరావు, శంకర్ నాయక్, ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ,, కృష్ణమూర్తి, మండల పంచాయతీ అధికారులు ఎం.రమేష్, మోహసిన్ అలీ, శ్రీకాంత్ రెడ్డి, ఎస్బిఎం కో ఆర్డినేటర్ మోహిద్, గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి మే 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని 3వార్డు తిలక్ నగర్ చెందిన దేగరోళ్ళ అంజి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి అంతక్రియలకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. నటుడు కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, దేగరా రాములు, దేగల నాగయ్య, రమేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాసాల పెండ్లి వేడుకలో పాల్గొన్న దోనూరి వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ మే 21 :( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రనికి చెందిన రాసాల వెంకటేష్ అలివేలు కూతురు వివాహ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనురు వీరా రెడ్డి పాల్గొని వధూవరులు స్రవంతి – మధు లను ఆశీర్వదిచారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దాసోజు వెంకటాచారి, సంఘీశెట్టి లక్ష్మి నారాయణ, బద్దం యాదయ్య, గోల్లూరి యాదగిరి సాగర్,సూర్వి వెంకటేష్, సూరపల్లి జవహర్,ఉప్మాగుల గిరిబాబు, అచ్చిని రవి,గోల్లూరి వెంకటేష్, బద్దం రాము, గోల్లూరి సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెళ్లికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆర్థికసహాయం

కల్వకుర్తి మే 21 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం లోని చారకొండ మండల జూపల్లి గ్రామానికి చెందిన అరెకంటి యాదమ్మ కీ,,శే,,బాలస్వామి మాజీ (యం పి టి సి) కుమార్తె వివాహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు రూ " 1 లక్ష రూపాయలు మరియు 100 కేజీల బియ్యం ఆర్థిక సాయంగా అందజేసిన కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, రూ" 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కే.ముస్తఫా(ముజ్జు భాయ్), నాయకులు రాములు యాదవ్,బోరింగ్ నిరంజన్,సిరాజ్,వెంకటయ్య,అక్రం,లక్ష్మయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.







## ఓపెన్ నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ విజేతలు

### భార్గవ్ రెడ్డి గోల్డ్ మెడల్ -గర్ల్స్ విభాగంలో సహిత సిల్వర్ మెడల్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఇండియన్ స్కేటింగ్ ఆధ్వర్యంలో కేరళ కొచ్చిన్ లో 8వ రాకింగ్ ఓపెన్ నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలో హైదరాబాద్ కు చెందిన (సిఎంఎస్) స్కేటింగ్ అకాడమిక్ చెందిన విద్యార్థులు గెలుపొందారు. డి భార్గవ్ రెడ్డి గోల్డ్ మెడల్, గర్ల్స్ విభాగంలో సహిత సింగర్ మెడల్ గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు మాట్లాడుతూ (సీఎం ఎస్) స్కేటింగ్ అకాడమీ కోచ్ మచందర్ కృషితో ఈ అవార్డులు గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. వారి కోచింగ్ లో ఇంకా ఎన్నో అవార్డులు గెలుచుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా (సి ఎం ఎస్)స్కేటింగ్ అకాడమీ కోచ్ మచందర్ మాట్లాడుతూ రోలర్ స్కేటింగ్ అంటే మాటలు కాదు. ఆ విన్యాసాలకు ఎంతో నైపుణ్యం, శిక్షణ కావాలి. కిందపడితే గాయాలు తప్పవు. ఫిట్‌నెస్ ఉండాలి. నాజూకు శరీరాకృతి కొనసాగించాలి. అందుకే స్కేటింగ్‌లో ఘటికులు కొద్దిమందే ఉంటారు.(సి ఎం ఎస్ )స్కేటింగ్ అకాడమీ లోని విద్యార్థులు మరిన్ని అవార్డు అవార్డులు గెలుచుకుంటారని ధీమా వ్యక్తం చేశారు కోచ్ మచందర్



## రాసాల వారి పెళ్లి సందడిలో పాల్గొన్న రాసాల వెంకటేష్ చిన్ననాటి మిత్రులు...

నూతన వధూవరులు స్రవంతి–మధు సాగర్ ను ఆశీర్వదించిన మిత్రులు... నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో రాసాల వెంకటేష్– అలివేలు దంపతుల కుమార్తె, అల్లుడు స్రవంతి – మధు సాగర్ ను నిండు నూరేళ్లు అష్ట, ఐశ్వర్యాలతో, పిల్లా పాపలతో వర్ధిల్లాలని ఆశీర్వదించి రాసాల వెంకటేష్ చిన్ననాటి మిత్రులు తడబోయిన శ్రీనివాస్, సూరపల్లి రాజేష్, పొట్ట జనార్ధన్, వార్త మిర్రర్ సిఎండి బద్దుల శ్రీధర్ యాదవ్, సంస్థాన్ నారాయణపూర్ మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి, వార్తా మిర్రర్ నల్గొండ జిల్లా రిపోర్టర్ ఏలే భాస్కర్, రంగారెడ్డి జిల్లా రిపోర్టర్ సంగిశెట్టి ధనుంజయ్, రాపోలు బాలకృష్ణ, చెరుపల్లి శ్రీనివాస్, జాఫర్ అలీ, గంజి రామకృష్ణ, దాచేపల్లి ఉమా శంకర్, తండ యాదయ్య గౌడ్, బత్తుల సతీష్ యాదవ్, గోశిక పురుషోత్తం, భాగ్యం రమాదేవి, గుర్రం ప్రమీల, ప్రకృతాంబ, నుస్రత్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనాలి
## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్



మిర్యాలగూడ , మే 21:-( వార్త మిర్రర్) అకాల వర్షం వలన నష్టపోయిన రైతులని ఆదుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. మాట్లాడుతూ తెలంగాణలో అనేక చోట్ల ఉరుముల మెరుపులతో ఈదురుగాలులతో అకాల వర్షం రావటం జరిగింది, వర్షం వలన ఆరు కాలం కష్టపడి పండించిన పంటను రైతులు తీసుకొని పోయి ఐకెపి కేంద్రాలలో పోసినారు. ఇప్పటికీ నెలరోజులు కావస్తున్నా కూడా ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు విషయంలో హమాలీలు లేరని, గోనే సంచులు దొరక లేదని, లారీలు లేవని కుంటి సాకుతో అధికారులు నిర్లక్ష్యం చేయటం వలన వర్షాలతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నారని వారన్నారు. భారీగా వచ్చిన వర్షం వలన రైతులు ధాన్యం వర్షపు నీటిలో కొట్టుక పోయినాయన్నారు. ఐకెపి కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యం వలన ఐకెపి కేంద్రాల్లో ఉన్న రైతులు పూర్తిగా నష్టపోతున్నారని మరొకవైపు తడిసిన ధాన్యమని క్వింటాల్కు 5 నుంచి 10 కేజీల వరకు తరుగు తీసే ఆలోచన చేస్తున్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన రైతుల నష్టపోవాల్సిన అవసరంలేదని తడిచిన ధాన్యానికి ఎలాంటి తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని వారన్నారు. నష్టపోయిన రోజులను అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



## బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి

మిర్యాలగూడ మే 21:- (వార్త మిర్రర్) బీసీలకు చట్టసభలో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా బీసీలున్న చట్టసభలలో బలహీన వర్గాల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గుతూ వస్తుంది అగ్రవర్ణాల ఆధిపత్యం లో బీసీలు ఓటు బ్యాంకుగానే మిగిలిపోతున్నారు. తప్ప చట్టసభల దిశగా బీసీలను రానివ్వకుండా గ్రామస్థాయిలోని బీసీలను అణచి వేస్తున్నారు. కేవలం గ్రామాలలో చిన్నచిన్న పదవులు ఆశ చూపి బీసీలను గ్రామ, మండల స్థాయి వరకు పరిమితం చేస్తూ రాష్ట్ర రాజకీయాలను పూర్తిగా అగ్రవర్ణాలే ఆధిపత్యం చలాయిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల జనాభా అత్యధికంగా ఉన్నా అనుకున్న స్థాయిలో బీసీలు చట్ట సభలలోకి అడుగుపెట్టలేకపోతున్నారు. బీసీలకు చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలలో బీసీలకు అవకాశం కల్పిస్తే బీసీల బ్రతుకులు మారే అవకాశం ఉంటుందనీ బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించి బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకొవాలన్నారు. సమావేశంలో టి.అర్జున్, జయరాజ్, రాపోలు పరమేష్ ,మురళీ, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు

## టీజీ ఆర్జెసి ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన నిరుపేద తనీమ్
### - తనీమ్ కు అన్ని విధాల సహాయం.. ఎంపి రఘువీర్





మిర్యాలగూడ మే 21:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా కేంద్రంకు నిరుపేద తనీమ్ ఆలియా టిజీఆర్జెసీ ఎంట్రన్స్ పరీక్షలో రాష్ట్ర స్దాయిలో 558 స్దానంలో నిలిచింది. పట్టణంలోని రెహ్మాత్ నగర్ కు పాన్ షాప్ నిర్వహించే ఎండీ.అష్రఫ్ కూతురు ఆలియా గొల్లగూడ జిల్లా పరిషత్ హై స్కూల్లో చదివింది. పదో తరగతిలో 600 మార్కులకు గాను 535 మార్కులు సాధించింది. పేద కుటుంబంలో పుట్టినా ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనీమ్ ఆలియా రాష్ట్ర స్దాయిలో ర్యాంకు సాధించడం పట్ల కుటుంబీకులు , స్దానికులు సంతోషం వ్యక్తం చేశారు. నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తనీమ్ ఆలియాకు చదవులకు అన్ని రకాలుగా సహాయం అందిస్తానన్నారు. తనీమ్ ఆలియాను ఫోన్ చేసి అభినందించారు.



## భారత మాజీ ప్రధాని ,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి
### దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ
### ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , మే 21:- (వార్త మిర్రర్) భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయరాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆయన చిత్రపటానికి, రాజీవ్ చౌక్ లోని ఆయన విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటామని ఆయన అన్నారు. ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, సయ్యద్ మహబూబ్ అలీ, డి. స్కై ల్యాబ్ నాయక్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కె. బసవయ్య గౌడ్, పి. వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఎ. సలీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎంఎ.ఆరిఫ్, మాజీ సర్పంచ్ మెద సురేందర్ రెడ్డి మగ్రి ఇలియాస్, ఎంపీటీసీలు న బెజ్జం సాయి, ఇజ్రాయిల్, కౌన్సిలర్స్ ఇంచార్జ్ లు దేశిది శేఖర్ రెడ్డి, ఎండీ. జాని క్రికెటర్, ఎండీ.మోయిజ్, రమేష్ నాయక్, ఎండీ.అల్తాఫ్, జి.జానకిరామ్రెడ్డి, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, నారాయణరావు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్, మహిళా కాంగ్రెస్ నాయకులు లలిత్, చంద్రకళ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలల ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ఏబీవీపీ





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21 : ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను పెంచొద్దని ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యాప్తంగా మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఫోక్సో కేసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ మరియు కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన టిఏఎఫ్ఆర్ సి నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కళాశాలలు తప్పుడు అడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయి. టిఏఎఫ్ఆర్ సి పంపిన ప్రతిపాదనలను విద్యాశాఖ ఉన్నత అధికారులు తిరస్కరిస్తూ చివాట్లు పెట్టారు. దీనితో మనం అర్థం చేసుకోవచ్చు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంపును ఆశాస్త్రీయబద్ధంగా పెంచడానికి అనుమతి అడుగుతున్నాయి. డిమాండ్ లో ఉన్న కోర్సులకు లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తూ ఉన్నాయి. అయినప్పటికీ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాల దాహం తీరకుండా ప్రభుత్వానికి ఫీజులు పెంపు చేయమని తప్పుడు లెక్కలు సమర్పించడం ఎంతవరకు సమంజసం? ఇంజనీరింగ్ బి కేటగిరి అడ్మిషన్లను కూడా మెడికల్ కాలేజీల విధానంవలె ఆన్లైన్లో నిర్వహించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. టీచింగ్ , నాన్ టీచింగ్, లైబ్రరీ, ల్యాబ్స్ ఇలా ఎటువంటి వసతులు లేకున్నా తప్పుడు ఆడిట్ రిపోర్ట్స్ తో దోచుకోవడానికి ప్రైవేట్ కళాశాలలు సిద్ధం అవుతున్నాయి. కొన్ని కళాశాలలు ఏకంగా 2 లక్షలు పెంచుకునేందుకు ప్రతిపాదనలను పెట్టింది. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల తీరు చూస్తుంటే పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్ష లాగా మారేలా ఉంది. ఒక వైపు కళాశాలలు ఫీజులు పెంచుతుంటే మరోవైపు ప్రభుత్వం నుంచి వచ్చే ఫీజు రీయింబర్స్మెంట్ మాత్రం పెంచక విద్యార్థుల జేబులో నుండి డబ్బులు కట్టే పరిస్థితి నెలకొంది. వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పేద విద్యార్దులకు ఇంజినీరింగ్ విద్య అందుబాటులో ఉండే విధంగా ఫీజులను నిర్ణయించాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. తప్పుడు ఆడిట్ లెక్కలు చూపించిన కళాశాలలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి. కళాశాలలు సమర్పించిన ఆడిట్ రిపోర్టుపై సమగ్ర విచారణ జరిపి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. అలాగే నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలల పైన చర్యలను తీసుకోవాలని ఎబివిపి విజ్ఞప్తి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ నాయకులు సిద్దార్థ, శ్రీకాంత్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మస్జిద్ కమిటీ చైర్మన్ హషం ఫరూఖికి అస్వస్థత అపోలో డి ఆర్ డి ఓ ఆసుపత్రిలో చేరిక

### బైపాస్ సర్జరీ చేయాలన్న డాక్టర్లు -చైతన్యంతో రక్తదానం చేసిన యువకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మహబూబియా మజీద్(పెద్ద మసీద్) కమిటీ చైర్మన్ హషం ఫరూఖికి అస్వశతో అపోలో (బి ఆర్ డి ఓ) ఆసుపత్రిలో చేరారు. బైపాస్ సర్జరీ చేయాలన్న డాక్టర్ లు రక్తం కావాలని జిషాన్ అలీ కి తెలిపిన వెంటనే సంస్థాన్ నారాయణపురం యువకులు చైతన్యంతో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు హర్షద్, ముస్తఫా, హాసిం పటేల్, సాదిక్, తబ్రోజ్, గాలిబ్, ఆరుగురు యువకులు రక్తదానం చేశారు హషం ఫరూఖి కి త్వరగా కోలుకోవాలని తెలిపారు



## కిష్టంపేట లో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ వారి అనుసందానమై చేపట్టిన రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం క్రింద రైతులలో అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధ వారం రోజున రాయికల్ మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డా. జి. వేణుగోపాల్, మాట్లడుతూ నేలల పరిరక్షణ, రసాయనిక ఎరువుల వినియోగం ముఖ్యంగా యూరియు వాడకాన్ని తగ్గించడం, నేలలో సేంద్రియ కర్బన్ నిల్వలను పెంపొంది%శీ%చడం, భూసార పరీక్షల ఆధారంగా పంటలతో ఎరువుల వినియోగం గురించి రైతు సోదరులకు వివరించారు. అనంతరం పంటలలో చీడ-పీడల నివారణ పద్ధతుల గురించి, రసీధులు బద్రపరచడం గురించి డా.టి.ఎల్లగాడ్ రైతు సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మరియు అల్లీపూర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి సృజన, రైతుల నుద్దేశించి మాట్లడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్కీములు, రైతు రిజిస్టర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కిష్టంపేట్ గ్రామ కార్యదర్శి, ఆదర్శ రైతులు మరియు ఇతర రైతు సోదరులు, కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు రాకేష్, మదుసూదనచారి తదితరులు పాల్గోన్నారు.



## కళ్యాణవేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

సంస్థాన్ నారాయణపూర్ మే 21 :( వార్త మిర్రర్) యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో వేంకటేశ్వర గార్డెన్ లో జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకనీ శ్రీను యాదవ్ అలివేలు దంపతుల కుమారుడు మహేష్ వివాహం ఆరెగూడెంకు చెందిన వంగూరి ఎట్టయ్య యాదవ్ నాగమణి దంపతుల కుమార్తె మౌనిక తో బుధవారం జరిగింది. వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మాజీ వార్డు సభ్యులు బెల్లంకొండ నరసింహ పత్రిక విలేకరి దువ్వ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మన్సూర్ ఆశయాలను సాధించాలి
### ::: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ మే 21:- (వార్త మిర్రర్) సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం మండల నాయకులు షేక్ మల్సూర్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో షేక్ మన్సూర్ సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి శ్వాస వరకు ఎర్రజెండా పట్టుకుని పేద ప్రజల సమస్యల కోసం ఉద్యమాలు చేశారని కొనియాడారు. గ్రామంలో నిత్యం పేదల పక్షాన నిలిచారని చెప్పారు. సిపిఎం పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన చేసిన ఉద్యమాలను స్పూర్తిగా చేసుకుని నేటి యువతరం పేదల పక్షాన ఉద్యమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాదూరి శశిధర్ రెడ్డి అయూబ్, మాజీ సర్పంచ్లు నాగుల్ హుస్సేన్, శ్రీనివాస్, నాయకులు మన్మధ రెడ్డి, బొంగరాల హరికుమార్, పోట్ల వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీనివాస్ రావు, సుంకరి రమణ, మాతంగి రవి, గౌస్, ఈరుగు నాగయ్య, అంతయ్య, ఇస్మాయిల్ దుండిగల అంజయ్య పాల్గొన్నారు.

## తార్నాకలో హనుమాన్ జయంతి ఉత్సవాలు.



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21... బిజెపి నాయకులు బండ శివారెడ్డి ఆధ్వర్యంలో గురువారం తార్నాక చౌరస్తాలోని గణపతి దేవాలయం ఆవరణలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి తదితరులు హాజరైతునట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు అభయాంజనేయ స్వామికి సహస్ర నామ ఆకు పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు మహా అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.



## కొనుగోలు కేంద్రాలలో మిగిలివున్న ధాన్యాన్ని వెంటనే తరలించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21 : రాయికల్ మండలంలోని మరియు పట్టణంలోని వివిధ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇంకా మిగిలివున్నా ధాన్యాన్ని వెంటనే తరలించే ప్రయత్నం చేయాలని ఇప్పటికే ఆకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్న సందర్భంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని మరియు తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బి.ఆర్.యస్ పార్టీ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో మండల రెవిన్యూ అధికారి ఇంచార్జ్ (తహసీల్దార్) జె.గణేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల మరియు పట్టణ కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, మాజీ సర్పంచ్ నీరటి శ్రీను, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, నాయకులు పెంద్రం శ్రీనివాస్, లింగం గౌడ్, శివనీతి గంగారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మీర్ పేట్ లో ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 21 :

దివంగత నేత భారతరత్న మన భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మీర్పేట్ ఎస్సీ సెల్ చైర్మన్ మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫోర్ లీడర్ మాజీ కార్పొరేటర్ చల్లా బాల్ రెడ్డి స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గజ్జల రాంచందర్ సోషల్ కన్వీనర్ సిద్దేశ్వర చారి మాజీ సర్పంచ్ పాండు, గౌడ్ మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్ , శ్రీనివాస్ నేత కాంటెస్ట్ కార్పొరేటర్, దళిత నాయకులు ఓం ప్రకాష్ బాకు జానయ్య, టి కృష్ణ ,మైత్రి ఆనంద్, నరసింహ శేఖర్ రెడ్డి. పరశురాం భాస్కర్ . రవికుమార్ పాల్గొన్నారు

## హబ్సిగూడ సీట్ నెంబర్ 8 లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21... ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్ట్రీట్ నెంబర్ 8 లో గల భవాని మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి వయస్సు సుమారు (70), పడి ఉన్నాడనే సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే అతనిని గాంధీ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతని ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై భార్గవి విజ్ఞప్తి చేశారు.



## రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా

## ఘన నివాళులర్పించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 21... దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మానికేశ్వరి నగర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన ఐటి విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరచడం, యువత సాధికారత, సాంకేతికతపై దృష్టి పెట్టడం వంటి ప్రగతిశీల దృక్పథం నేటి భారత ఆర్థిక, సాంకేతిక రంగాలకు మేల్కొలిపిన ప్రేరణగా నిలిచాయని వివరించారు. టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ “రాజీవ్ గాంధీ ధైర్యసాహసాలు, యువతపై నమ్మకం ఆయనను సమకాలీన నాయకులలో ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఆయన సేవలు యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం నేతలు, యువజన నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎర్రజెండా ద్వారానే అసమానతలు లేని సమ సమాజ సోషలిస్టు వ్యవస్థ సాధ్యం

## సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

## మీర్ పేట శాఖ కార్యదర్శిగా బండ యాదమ్మ యాదవ్ ఎన్నిక

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. మే 21 :

బాలాపూర్ మండలం మీర్ పేట సిపిఐ పార్టీ శాఖ మహాసభ బండ యాదమ్మ యాదవ్ అధ్యక్షతన మీర్ పేటలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు జర్పుల శివ నాయక్, జిల్లలగూడ శాఖ కార్యదర్శి రమావత్ పాండు నాయక్ మండల కార్యవర్గ సభ్యులు జాజాల అంజయ్య, చత్రు నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ పెట్టుబడిదారుల దోపిడీదారుల సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయతాండవం చేస్తుందని పెట్టుబడి దారి వ్యవస్థ యొక్క లక్షణం అసమానతలను పెంచి పోషిస్తుందని ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు పోవాలంటే, దోపిడి పోవాలంటే అసమానతలు లేని, దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు... అసమానతలు లేని సమ సమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కాక తప్పదని సోషలిజం సమ సమాజం కోసం అవిశ్రాంత పోరాటం భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందని పేదల తరపున కష్టజీవుల తరపున కార్మికుల తరపున శ్రామికుల తరపున మహిళల తరపున నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడి విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని , నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రజలు అధిక సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు..అనంతరం మీర్ పేట శాఖ సిపిఐ పార్టీ నూతన కౌన్సిల్ 11 మందితో ఏర్పాటు చేయడం జరిగింది..

# రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అభివృద్ధి నిరంతర ప్రక్రియ

## జగిత్యాల ఏం ఎల్ ఏ సంజయ్ కుమార్





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 21

రాయికల్ మండలం రామోజీ పేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్. రాయికల్ మండల ఇటిక్యాల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల నిధులతో నిర్మించనున్న పల్లె దవాఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా.. జగిత్యాల నియోజకవర్గం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 11 కోట్ల వరకు మంజూరు కాగా ప్రతి గ్రామంలో 10 లక్షలకు తగ్గకుండా నిధులు కేటాయించడం జరిగింది.10 కోట్ల ఈజీఎస్ నిదులతో గ్రామాల్లో సి సి రోడ్లు పూర్తి చేయటం జరిగింది. రామోజీపేట సాగు అవసరాల నిమిత్తం భూపతిపూర్ చెరువుకు తూము ఏర్పాటు చేసి గేట్లు బిగించడం జరిగింది. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రామాజీపేటకు వీరాపూర్ రోడ్డు మరియు కుమ్మరిపల్లి రోడ్డు పూర్తి చేయడానికి తనవంతుగా కృషి చేస్తా.జగిత్యాల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయి. ఇటిక్యాల ప్రజల వైద్య అవసరాల నిమిత్తం పల్లె దవాఖానా ఏర్పాటు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. కొత్త పాత అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా అన్నారు.బీద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ప్రజల చెంతకే వైద్యం అనే విధంగా పల్లె దవాఖానా లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ డి ప్రమోద్, ఎంపీడీవో చిరంజీవి, ఇంచార్జ్ తహశీల్దార్ గణేష్, ఏఈ రాజమల్లయ్య, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, కోల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, గన్నె రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బెజ్జంకి రమాదేవి మోహన్, వాసరి రవి, శ్రీనివాస్ గౌడ్, గంగారెడ్డి, సమల్ల వేణు, మోహన్ రెడ్డి, మల్లారెడ్డి, సూర విజయ్, శంకర్, గంగాధర్, సత్తయ్య, శేఖర్, రాజగోపాల్, గంగరాజం, నర్సయ్య, డా.సతీష్, రవీందర్, నాయకులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలి బిబి ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు

## మేడబోయిన మమత, జెవివి రమేష్.




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 21

విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, మే 21 ఈరోజు నుండి 25 వరకు జరుగు జిల్లా క్లాసులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత, జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని చందన హైస్కూల్లో భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ ) జిల్లాస్థాయి క్లాసులు మే 21 నుండి 25 వరకు జరుగుతున్నాయి ఈరోజు మొదటి క్లాసు శాస్త్రి ఆలోచన క్లాసును జన విజ్ఞాన వేదిక నాయకులు రమేష్ బోధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని, పాలక ప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా విధానం అమలువైతే బడుగు బలహీన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫెలోషిప్లను భర్తీ చేయాలని అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా పాలన చెప్పి అధికారులను వచ్చి సంవత్సరం గడుస్తున్న గాని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులకు చదువు దూరమయ్యే పరిస్థితి నెలకొందని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్యా రంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనపై అలవాటు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై మతత్వ భావాలను పెంచే విధంగా కృషి చేస్తుందని ఈ విధానంపై వ్యతిరేకంగా పోరాడాల్సిందిగా ఈ తరం విద్యార్థి యువకులపై ఉందని అదేవిధంగా చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాజ మార్పు కోసం, సంఘ విస్తరణ కోసం విద్యార్థుల ఆలోచనలను మార్చే విధంగా ఈ శిక్షణ తరగతులు ఎంతో తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఎన్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మాజీ జిల్లా నాయకులు తడక మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్ మైసొల్ల నరేందర్, మాజీ మండల అధ్యక్షులు బర్రె రాజు, పిఎన్ఎమ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, వరుణ్,నందు,శివ,కార్తీక్, మధు, తదితరులు పాల్గొన్నారు.....



## భారత మాజీ ప్రధాని ,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి

## దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 21

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయరాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో బుధవారం రోజున రాజీవ్ గాంధీ చిత్రపటానికి, తాటి రామచంద్రం యువసేన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటామని ఆయన అన్నారు. ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళు లు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, చెరుకు లింగస్వామి గౌడ్, ఉబ్బు భద్రయ్య, మెగుదల రమేష్ గౌడ్, ఆవుల యేసు, బొబ్బిళ్ళ మురళిగౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?

దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి. 20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి.

## హాలియా మున్సిపాలిటీకి


## స్పెషల్ ఆఫీసర్ గా నియామకమైన ఎండి యూసఫ్



మిర్యాలగూడ మే 21:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా హాలియా మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె.శ్రీదేవి ఈ నెల 20న ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికలు - 2025కు సిద్ధమయ్యేందుకు రాష్ట్రంలోని 30 మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన, గ్రామాల విలీనం ప్రక్రియను చేపట్టేందుకు స్పెషల్ ఆఫీసర్ లను నియమించారు. స్పెషల్ ఆఫీసర్లుగా కొన్ని మున్సిపాలిటీలకు వేరే మున్సిపాలిటీల కమిషనర్లు, జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లు, మెప్మా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. నియమింపబడ్డ స్పెషల్ ఆఫీసర్లు వెంటనే వార్డుల పునర్విభజన ప్రాథమిక సమాచారం సేకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. జనవరి 30, 2021లో శాఖ జారీ చేసిన జిఓ ప్రకారం కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో హాలియా మున్సిపాలిటీ ఉండటం ప్రత్యేకం.

# అధిక ఫీజుల పేరుతో విద్యార్థుల రక్తం తాగుతూ విద్యను వ్యాపారంగా చేస్తున్న ప్రైవేటు స్కూలు..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 21



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ విద్యార్థిని , విద్యార్థుల అడ్మిషన్ ల కోసం ప్రైవేట్ పాఠశాలలు తిరుగుతున్న సందర్భంగా తల్లిదండ్రులు గమనించాల్సిన విషయం ఏమిటంటే గవర్నమెంట్ నుండి గుర్తింపు పొందిన పాఠశాల , వాటర్,మరుగుదొడ్లు,ప్లే గ్రౌండ్,ఫైర్ అడ్మిషన్ పొందే సమయంలో తప్పనిసరిగా ఇవన్నీ వసతులు ఉన్నాయని గమనించాలని మీ పిల్లల భవిష్యత్ ఆగం చేయొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ విద్యార్థిని , విద్యార్థుల తల్లిదండ్రుల ఫీజుల పేరుతో రక్తం తాగుతూ విద్యను వ్యాపారంగా చేస్తూ ప్రతి ఒక్క ప్రైవేటు పాఠశాల స్కూల్ ఫీజు ఏ తరగతికి ఎంత ఉందో పట్టిక ఏర్పాటు చేయాలని అలా ఏర్పాటు చేయని ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు ఎంఈఓ , డీఈవో స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోనీ తల్లిదండ్రులకు , విద్యార్థిని , విద్యార్థులకు న్యాయం చేయాలని పత్రిక ప్రకటనలో తెలుపుతున్నాను.

# హెూమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..

ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హెూమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హెూమ్ లోన్స్ చెల్లింపు అనేది దీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హెూమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం.మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హెూమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.హెూమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హెూమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు,